తెలంగాణ ప్రభుత్వము
రెవెన్యూ (ఎల్ఎ) శాఖ
జిల్లా కలెక్టర్ :: మహబూబ్‌నగర్

ప్రాథమిక నోటిఫికేషన్

ఫారం-VI

(నియమం 19లోని ఉప నియమం (1) మరియు యాక్ట్-30/2013 లోని సెక్షన్ -11 (1) చూడండి)

No.Rev/G1/LAG/0015/2026-G-Section తేదీ: 18-03-2026

మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కింద ఘన్‌పూర్ బ్రాంచ్ కెనాల్‌పై మైనర్ 12R తవ్వకం అనే ప్రజాప్రయోజనం కోసం మహబూబ్ నగర్ జిల్లా భూత్‌పూర్ మండలం మద్దిగట్ల గ్రామంలో మొత్తం **ఎ. 15.01 1/2 గుంటలు** భూమి అవసరం తెలంగాణ ప్రభుత్వానికి / జిల్లా కలెక్టర్ కనిపిస్తోంది. ప్రభుత్వం G.O.Ms.No.51 ఇరిగేషన్ & CAD (LA R & R /A2) డిపార్ట్‌మెంట్ తేదీ: 25.07.2017 ద్వారా 2013నాటి భూసేకరణ మరియు పునరావసం పునస్థాపనలో సముచితమైన పరిహారం మరియు పారదర్శకత హక్కు చట్టంలోని చాప్టర్ -II &III నిబంధనల వర్తింపు నుండి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకాన్ని మినహాయించింది. అందువల్ల సదరు చట్టంలోని సెక్షన్ 4 (1) అవసరమైన సోషల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ స్టడీ నిర్వహించబడలేదు. భూసేకరణ కారణంగాఏ కుటుంబాలూ నిరాశ్రయులయ్యే అవకాశం లేదు. ప్రభావిత కుటుంబాల పునరావాసం మరియు పున:స్థాపన నిమిత్తం అదనపు కలెక్టర్‌ను (రెవెన్యూ)ను ప్రాజెక్ట్ నిర్వాహకుడిగా నియమించడం జరిగింది.

అందువల్ల, మహబూబ్‌నగర్ జిల్లా భూత్‌పూర్ మండలం మద్దిగట్ల గ్రామంలో పైన పేర్కొన్న ప్రాజెక్ట్ నిమిత్తం, ప్రామాణిక కొలత ప్రకారం సుమారు **ఎ.15.01 1/2 గుంటలు** భూమి, దాని సవివరమైన వివరణ ఈ క్రింది విధంగా ఉండగా సేకటరణ కింద ఉందని తెలియజేయడమైనది.

గ్రామం: మద్దిగట్ల మండలం: భూత్‌పూర్ జిల్లా: మహబూబ్‌నగర్

| క్ర.సం. | సర్వే నం. | [illegible] | భూమి రకం | [illegible] | ఆసక్తిగల వ్యక్తి పేరు & చిరునామా | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | నిర్మాణములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 1 | 430 | మెట్ట | పట్టా | 0.20 | ఉప్పరి చెన్నమ్మ W/o చెన్నయ్య | | | | | బాదం చెట్లు | బోర్, పైప్‌లైన్ |
| 2 | 431 | మెట్ట | పట్టా | 0.25 | కావలి పెద్దమ్మ W/o కృష్ణయ్య | | | | | | |
| 3 | 431 | మెట్ట | పట్టా | 0.09 | కదిరె శేఖర్ రెడ్డి S/o గణపతి రెడ్డి | | | | | | |
| 4 | 463 | మెట్ట | పట్టా | 0.09 1/2 | కదిరె శేఖర్ రెడ్డి S/o గణపతి రెడ్డి | | | | | | |
| 5 | 462 | మెట్ట | పట్టా | 0.07 1/2 | కదిరె శేఖర్ రెడ్డి S/o గణపతి రెడ్డి | | | | | | |
| 6 | 462 | మెట్ట | పట్టా | 0.04 | రాజు S/o పెంటయ్య | | | | | | |
| 7 | 461 | మెట్ట | పట్టా | 0.02 | రాజు S/o పెంటయ్య | | | | | | |
| 8 | 469 | మెట్ట | పట్టా | 0.07 | కె. సత్యనారాయణ గౌడ్ S/o ఆంజనేయులు గౌడ్ | | | | | | |
| 9 | 469 | మెట్ట | పట్టా | 0.07 | గండికుంట కృష్ణయ్య S/o మాసయ్య | | | | | | |
| 10 | 469 | మెట్ట | పట్టా | 0.03 | సౌతా పెద్ద మసాయిష్ S/o బాలయ్య | | | | | | |
| 11 | 469 | మెట్ట | పట్టా | 0.03 | సౌతా చిన్న మసాయిష్ S/o బాలయ్య | | | | | | |
| 12 | 469 | మెట్ట | పట్టా | 0.03 | హరిజన నాగయ్య S/o బాలయ్య | | | | | | |
| 13 | 470 | మెట్ట | పట్టా | 0.37 | కుప్పిరెడ్డి వెంకట్ రెడ్డి S/o కృష్ణా రెడ్డి | | | | | | |
| 13 | 458 | మెట్ట | పట్టా | 0.06 | మేకల శ్రీనివాసులు S/o పురుషోత్తం | | | | | | బోర్, పైప్‌లైన్ |
| 14 | 458 | మెట్ట | పట్టా | 0.06 | మేకల వెంకటేష్ S/o పురుషోత్తం | | | | | | |
| 15 | 458 | మెట్ట | పట్టా | 0.06 | మేకల సుమలత W/o పురుషోత్తం | | | | | | |
| 16 | 457 | మెట్ట | పట్టా | 0.12 | టి.వెంకటేశ్వర్ రెడ్డి S/o నారాయణ రెడ్డి | | | | | | |
| 17 | 457 | మెట్ట | పట్టా | 0.12 | పెరి భాగ్య లక్ష్మి W/o తిరుపతి రెడ్డి | | | | | | |
| 18 | 456 | మెట్ట | పట్టా | 0.03 | కె. నర్సింహా రెడ్డి S/o మన్నెపు రెడ్డి | | | | | | |
| 19 | 455 | మెట్ట | పట్టా | 0.02 | మూసి వెంకటయ్య S/o రామయ్య | | | | | | |
| 20 | 455 | మెట్ట | పట్టా | 0.21 | కె. పవన్ కుమార్ రెడ్డి S/o నర్సింహా రెడ్డి | | | | | | |
| 21 | 455 | మెట్ట | పట్టా | 0.07 | కె. రజిత W/o వెంకటేశ్వర్ రెడ్డి | | | | | | |
| 22 | 493 | మెట్ట | పట్టా | 0.08 | K. ఆనంద్ రెడ్డి S/o కొండా రెడ్డి | | | | | | బోర్-1 |
| 23 | 493 | మెట్ట | పట్టా | 0.08 | K. అశోక్ రెడ్డి S/o కొండా రెడ్డి | | | | | | |
| 24 | 493 | మెట్ట | పట్టా | 0.12 | కె. వెంకటేశ్వర్ రెడ్డి S/o మన్నెపు రెడ్డి | | | | | | |
| 25 | 494 | మెట్ట | పట్టా | 0.26 | K. గోవర్ధన్ రెడ్డి S/o వెంకట రెడ్డి | | | | | వేప-1 | బోర్-1 |
| 26 | 494 | మెట్ట | పట్టా | 0.12 | కె. రాజేందర్ రెడ్డి S/o నర్సింహులు రెడ్డి | | | | | | |
| 27 | 495 | మెట్ట | పట్టా | 1.29 | కదిరె శేఖర్ రెడ్డి S/o గణపతి రెడ్డి | | | | | మామిడి (చిన్నవి 1-30), పామ్ చెట్లు పెద్దవి -13, టేక్-6, కొబ్బరి-5 | |
| 28 | 499 | మెట్ట | పట్టా | 0.03 | వెంకటమ్మ W/o కావలి పెంటయ్య | | | | | | |
| 29 | 499 | మెట్ట | పట్టా | 0.10 | కదిరె శేఖర్ రెడ్డి S/o గణపతి రెడ్డి | | | | | | |
| 30 | 499 | మెట్ట | పట్టా | 0.10 | బాల్ నాగయ్య S/o నాగయ్య | | | | | | |
| 31 | 499 | మెట్ట | పట్టా | 0.01 | రోడ్డు | | | | | | |
| 32 | 524 | మెట్ట | పట్టా | 0.05 | జిల్లోలా బాల్ చందర్ S/o హన్మంతు | | | | | | |
| 33 | 523 | మెట్ట | పట్టా | 0.04 | H. రామచంద్రయ్య S/o హుస్సేనయ్య | | | | | | |
| 34 | 521 | మెట్ట | పట్టా | 0.15 | జక్కా శివ S/o నాగయ్య | | | | | చింత-1 | |
| 35 | 521 | మెట్ట | పట్టా | 0.05 | సుగ్గయ్య S/o చిన్న బీరయ్య | | | | | | |
| 36 | 521 | మెట్ట | పట్టా | 0.22 | సుగ్గయ్య S/o చిన్న బీరయ్య అంజిలమ్మ W/o చిన్న నాగయ్య | | | | | | |
| 37 | 521 | మెట్ట | పట్టా | 0.04 | లక్ష్మమ్మ W/o నడిపినాగయ్య | | | | | | |
| 38 | 521 | మెట్ట | పట్టా | 0.10 | పెద్ద నాగయ్య S/o నడిపి నాగయ్య | | | | | | |
| 39 | 521 | మెట్ట | పట్టా | 0.06 | లక్ష్మమ్మ W/o నడిపి నాగయ్య | | | | | | |
| 40 | 521 | మెట్ట | పట్టా | 0.05 1/2 | సుగ్గయ్య S/o చిన్న బీరయ్య అంజిలమ్మ W/o చిన్న నాగయ్య | | | | | | |
| 41 | 519 | మెట్ట | పట్టా | 0.07 | చెన్నమ్మW/o మన్యం | | | | | | |
| 42 | 519 | మెట్ట | పట్టా | 0.14 | జి. బాల్ చెన్నయ్య S/o చెనయ్య | | | | | | |
| 43 | 518 | మెట్ట | పట్టా | 0.12 | కుమ్మరి దేవమ్మ W/o భద్రయ్య | | | | | | |
| 44 | 576 | మెట్ట | పట్టా | 0.28 | కె. వంశీ కుమార్ రెడ్డి S/o కె. రవీందర్ రెడ్డి | | | | | | |
| 45 | 576 | మెట్ట | పట్టా | 0.05 | J. నాగ మల్లేష్ S/o పెద్ద నాగయ్య | | | | | | |
| 46 | 576 | మెట్ట | పట్టా | 0.02 | బండ్ల బాట (రోడ్) | | | | | | |
| 47 | 577 | మెట్ట | పట్టా | 0.06 | K. ఆదిత్య రెడ్డి S/o రవీందర్ రెడ్డి | | | | | టేక్-10 | |
| 48 | 577 | మెట్ట | పట్టా | 0.01 | రోడ్డు (పార్సెల్) | | | | | | |
| 49 | 577 | మెట్ట | పట్టా | 0.15 | J. నాగ మల్లేష్ S/o జె.పెద్ద నాగయ్య | | | | | | |
| 50 | 578 | మెట్ట | పట్టా | 0.34 | 1. ఖాజా యినుద్దీన్ S/o మహబూబ్ అలీ 2. సలాం s/o మహబూబ్ అలీ 3. గోరిబీ S/o మహబూబ్ అలీ 4. అబ్దుల్ గని S/o మహబూబ్ అలీ | | | | | | |
| 51 | 578 | మెట్ట | పట్టా | 0.05 | కొత్తకాపు కుర్మార్తిరెడ్డి S/o కొత్తకాపు జంగార్దర్ రెడ్డి | | | | | | |
| 52 | 578 | మెట్ట | పట్టా | 0.01 | కుర్వ బీరయ్య S/o కాశన్న | | | | | | |
| 53 | 596 | మెట్ట | పట్టా | 0.12 | కొత్తకాపు జంగార్ధర్ రెడ్డి S/o చిన్న చంద్రయ్య | | | | | | |
| 54 | 596 | మెట్ట | పట్టా | 0.01 | P. మల్లేష్ S/o B.బాబు | | | | | | |
| 55 | 596 | మెట్ట | పట్టా | 0.11 | కుర్వ పెద్ద బెకయ్య S/o సాయన్న | | | | | | |
| మొత్తం: 15.01 1/2 | | | | | | | | | | | |

ఈ నోటిఫికేషన్ భూసేకరణ, పునరావసం, పున:స్థాపనలో న్యాయమైన పరిహారం మరియు పారదర్శకత హక్కు చట్టం 2013 (యాక్ట్ నెం.30 యొక్క 2013) యొక్క సెక్షన్ 11 (1) నిబంధనల ప్రకారం సంబంధిత వ్యక్తులు అందరికీ జారీ చేయబడింది.

భూమి యొక్క ప్లాన్‌ను మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ మరియు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ LA & R & R, యూనిట్-II ఇరిగేషన్ ప్రాజెక్ట్, మహబూబ్ నగర్ కార్యాలయంలో ఏదేని పనిదినాన పనివేళల్లో పరిశీలించవచ్చు. మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కమ్ సంబంధిత ప్రభుత్వం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ LA R& R, యూనిట్-II , ఇరిగేషన్ ప్రాజెక్ట్, మహబూబ్‌నగర్ మరియు అతని సిబ్బందికి సదరు చట్టంలోని సెక్షన్ (12)లో అందించిన మరియు నిర్దేశించిన వారి పనిని సక్రమంగా నిర్వహించడానికి అవసరమైన భూమిలోకి ప్రవేశించి సర్వే చేయడానికి, ఏదైనా భూమి యొక్క లెవల్స్ తీసుకోవడానికి, ఉపరితలం కింద తవ్వడానికి లేదా బోరు వేయడానికి మరియు ఇతర అన్ని పనులను చేయడానికి అధికారం ఇస్తున్నారు. చట్టంలోని సెక్షన్ 11 (4) ప్రకారం అటువంటి నోటిఫికేషన్ ప్రచురించబడిన తేదీ నుండి కలెక్టర్ యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఏ వ్యక్తి కూడా భూమికి సంబంధించిన ఏవిధమైన కార్యకలాపాలు లేదా లావాదేవీలు అంటే అమ్మకం కొనుగోలు చేయకూడదు లేదా అటువంటి భూమిపై ఎలాంటి భారాలను సృష్టించకూడదు.

చట్టంలోని సెక్షన్ (15) ప్రకారం ఈ నోటిఫికేషన్ ప్రచురించిన తేదీ నుండి 60 (అరవై) రోజులు లోపు, ఆసక్తి కల వ్యక్తి భూసేకరణకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలను మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్‌కు దాఖలు చేయవచ్చు.

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ LA R&R యూనిట్-II, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ మహబూబ్‌నగర్
సం/- అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) మహబూబ్‌నగర్
సం/- జిల్లా కలెక్టర్ మహబూబ్‌నగర్

DIPR RO NO. 19/LA/PP/Advt/Pub/2026-27


## ఈళవ ఓట్లపై అందరి కన్ను

# కేరళలో అన్ని వర్గాలు ఎల్‌డిఎఫ్‌కే మొగ్గు




**తిరువనంతపురం:** కేరళ అసెంబ్లీ ఎన్నికల వేళ ఎన్నికల ప్రచారం మరింత ఊపందుకుంది. మంగళవారంతో ప్రచారం ముగియనుండటంతో రాజకీయ పార్టీలన్నీ సుడిగాలి పర్యటనలు చేస్తున్నాయి. పరస్పర విమర్శలతో ముందుకు సాగుతున్నాయి. పదేళ్లుగా అధికారంలో కొనసాగుతున్న ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం తన పట్టును మరింత పెంచుకొని... గెలుపు దిశగా ముందుకు సాగుతోంది. యుడిఎఫ్ సైతం అధికారం కోసం తంటాలు పడుతోంది. ఇక బిజెపి ఎలాగైనా కేరళలో అడుగుపెట్టాలని నానా అగచాట్లు పడుతోంది. రాష్ట్రంలో కులాల వారీగా అంచనాలు వేసుకుంటూ... ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఈళవ సామాజికవర్గం ఓట్లపై అన్ని పార్టీలూ కన్నేశాయి. ఆరు జిల్లాల్లో కనీసం 53 అసెంబ్లీ స్థానాల్లో వీరి ఓట్లు నిర్ణాయకంగా మారనున్నాయి. కేరళ జనాభాలో హిందువులు 54.73 శాతం. ముస్లింలు 26.56 శాతం, క్రైస్తవులు 18.38 శాతం ఉన్నారు. హిందూ జనాభాలో ఈళవ సామాజికవర్గం అత్యధికంగా 21.60 శాతం ఉంది. తర్వాత నాయర్లు 14.9 శాతం, ఎస్‌సిలు 9 శాతం, ధీవర 3 శాతం, ఒబిసి 3 శాతం, బ్రాహ్మణులు 2 శాతం, ఎస్‌టిలు ఒక శాతం చొప్పున ఉన్నారు. ట్రావెన్‌కోర్ ప్రాంతంలో ఈళవ సామాజికవర్గం ప్రాబల్యం ఎక్కువగా ఉంది. మొత్తం 6 జిల్లాల్లో 53 అసెంబ్లీ స్థానాల్లో 40 శాతం నుంచి 70 శాతం దాకా ఈళవ వర్గం ఓటర్లే ఉన్నారు. తిరువనంతపురం జిల్లాలో 14 స్థానాలు, కొల్లాంలో 11, కొట్టాయంలో 9, అలప్పుజలో 9, పతనంతిట్టలో 5, ఇదుక్కిలో 5 స్థానాల్లో ఫలితాలను వీరే నిర్ణయిస్తారు. అలాంటి ఈళవ ఓట్ల కోసం పార్టీలన్నీ పోటీ పడుతున్నాయి. కేరళలో అణగారిన వర్గాల కోసం వామపక్షాలు చారిత్రక పోరాటాలు చేశారు. ఒకప్పటి నంగేలి పోరాటాన్ని, చన్నార్ తిరుగుబాటును గుర్తు చేస్తున్నాయి. ఎన్‌సిఇఆర్‌టి 9వ తరగతి చరిత్ర పుస్తకం నుంచి ట్రావెన్‌కోర్ కుల పోరాటాల అధ్యాయాన్ని తొలగించడం వివాదంగా మారింది. దీన్ని బిజెపి కుట్రగా ముఖ్యమంత్రి పినరయి విజయన్ అభివర్ణించారు. ఆ పాఠాలను రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రత్యేకంగా బోధించేలా చర్యలు తీసుకున్నారు. ఈళవ ఓటుబ్యాంకును కొల్లగొట్టేందుకు బిజెపి గట్టి ప్రయత్నాలు చేస్తోంది. ఓటింగ్ సరళిని పరిశీలిస్తే కేరళ హిందూ ఓటర్లలో అత్యధికులు వామపక్ష కూటమి వైపే నిలుస్తున్నారు. 2016 అసెంబ్లీ ఎన్నికల్లో హిందూ ఓటర్లలో 48 శాతం ఎల్‌డీఎఫ్‌కు మద్దతిచ్చారు. 2021 అసెంబ్లీ ఎన్నికల నాటికి అది 50 శాతానికి పెరిగింది. 25 శాతం కాంగ్రెస్ వైపు నిలవగా 21 శాతం బిజెపికి మద్దతిచ్చారు. కులాలవారీగా సమీకరణాల్లో మార్పులు కనిపిస్తున్నాయి. ఈళవ వర్గానికి సంబంధించి 2016 అసెంబ్లీ ఎన్నికల్లో 49 శాతం వామపక్షాలకు, 28 శాతం కాంగ్రెస్‌కు, 18 శాతం బిజెపికి ఓటు వేశారు. 2021 నాటికి ఇది వామపక్షాలకు 53 శాతానికి, బిజెపికి 23 శాతానికి పెరగ్గా కాంగ్రెస్‌కు 21 శాతానికి పడిపోయింది. నాయర్ల విషయానికి వస్తే... 2016లో 45 శాతం వామపక్ష సంఘటనకే ఓటేశారు. 2021 నాటికి ఇది 32 శాతానికి తగ్గింది. కాంగ్రెస్‌కు 2016లో 20 శాతం మంది ఓటేయగా 2021కల్లా 38 శాతానికి పెరిగింది. నాయర్లలో బిజెపికి ఆదరణ 33 శాతం నుంచి 27 శాతానికి తగ్గింది. ఇక ఎస్సీలను పరిశీలిస్తే...ఎల్‌డీఎఫ్‌కు కంచుకోటలా మారారు. 2016 అసెంబ్లీ ఎన్నికల్లో 51 శాతం ఎల్‌డిఎఫ్‌కు ఓటేయగా 2021 నాటికి అది ఏకంగా 69 శాతానికి పెరిగింది.

# హిమంత అభ్యర్థిత్వాన్ని రద్దు చేయండి: కాంగ్రెస్



**గువహతి:** అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ అభ్యర్థిత్వాన్ని రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ సోమవారం ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. ముఖ్యమంత్రి ఎన్నికల అఫిడవిట్‌లో తన భార్య ఆస్తి వివరాలు తెలియజేయలేదని ఆరోపించింది. హిమంత బిశ్వశర్మ భార్య, కుటుంబ సభ్యులు దుబాయ్, అమెరికాలోని షెల్ కంపెనీల్లో ఆస్తులు కలిగి ఉన్నారని ప్రతిపక్ష కాంగ్రెస్ తెలిపింది. హిమంత బిశ్వశర్మ జలుక్బరీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తుండగా... ఆయనకు పోటీగా బరిలోకి దిగిన బిదిషా నియోగ్ ఫిర్యాదు మేరకు సిఇసి జ్ఞానేశ్ కుమార్ కేసు నమోదు చేశారు. ఆస్తులపై విచారణ జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ముఖ్యమంత్రి భార్య రింకి భుయాన్ శర్మకు అమెరికా, దుబాయ్‌లో భూములు, విలువైన ఆస్తులు ఉన్నట్లు నియోగ్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫారమ్ 26లో తన భార్యకు విదేశాల్లో ఉన్న ఆస్తుల వివరాలు తెలియజేయలేదని, సెక్షన్ 36లోని 1951 ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం హిమంత బిశ్వశర్మ నామినేషన్ తిరస్కరించాలని కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నికల కమిషన్‌ను కోరారు. మనీలాండరింగ్ చట్టం 2002 ప్రకారం అతనిపై కేసు నమోదు చేయాలని ఇడిని కాంగ్రెస్ డిమాండ్ చేసింది.

# యూరియా దిగుమతికి కేంద్రం కసరత్తు



**న్యూఢిల్లీ:** పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ భయాలు భారత వ్యవసాయ రంగాన్ని కలవరపెడుతున్నాయి. ఇజ్రాయిల్‌ఇరాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో అంతర్జాతీయంగా ఎరువుల సరఫరా గొలుసు దెబ్బతినే ప్రమాదం పొంచి ఉండటంతో భారత్ అప్రమత్తమైంది. రాబోయే ఖరీఫ్ సీజన్‌లో ఎరువుల కొరత లేకుండా చూసేందుకు ప్రపంచంలోనే అతి పెద్ద యూరియా దిగుమతిదారు అయిన భారతదేశం సుమారు 2.5 మిలియన్ (25 లక్షల) టన్నుల యూరియా కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ప్రభుత్వ పక్షాన ఎరువుల కొనుగోళ్లు జరిపే ఇండియన్ పొటాష్ లిమిటెడ్ (ఐపీఎల్) ఇటీవల భారీ అంతర్జాతీయ టెండర్ జారీ చేసింది. ఈ టెండర్ ద్వారా 1.5 మిలియన్ టన్నుల యూరియాను పశ్చిమ తీర నౌకాశ్రయాల ద్వారా దిగుమతి చేసుకోనున్నారు. మిగిలిన మొత్తాన్ని తూర్పు తీర ప్రాంతాల ద్వారా సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎరువుల రవాణా నౌకలు జూన్ 14వ తేదీ నాటికి సంబంధిత ఓడరేవుల నుంచి బయలుదేరాల్సి ఉంటుంది. టెండర్ల ప్రతిపాదన సమర్పణకు ఏప్రిల్ 15 చివరి తేదీ కాగా, ఇవి ఏప్రిల్ 23 వరకు చెల్లుబాటులో ఉంటాయి. భారతదేశ యూరియా ఉత్పత్తి ప్రధానంగా సహజ వాయువుపై ఆధారపడి ఉంటుంది. దేశీయంగా వినియోగించే సహజ వాయువులో మెజారిటీ భాగం పశ్చిమాసియా నుంచే దిగుమతి అవుతోంది. ప్రస్తుత ఉద్రిక్తతల వల్ల హోర్ముజ్ జలసంధి వద్ద రాకపోకలకు ఆటంకం కలగడంతో ఎల్‌ఎన్‌జీ కొరత ఏర్పడింది. ఈ ప్రభావంతో గత నెలలో దేశంలోని కొన్ని కీలక ఎరువుల ప్లాంట్లు ఉత్పత్తిని నిలిపివేయాల్సి వచ్చింది. అదే సమయంలో జూన్‌సెప్టెంబర్ వర్షాకాలంలో వరి, మొక్కజొన్న, సోయాబీన్ వంటి పంటల సాగు ప్రారంభం కానుంది. ఈ సీజన్‌కు దేశ వ్యాప్తంగా సుమారు 39 మిలియన్ టన్నుల ఎరువులు అవసరమని ఎరువుల మంత్రిత్వ శాఖ అంచనా వేసింది. ప్రస్తుత నిల్వ 18 మిలియన్ టన్నులుగా ఉంది. మిగిలిన 21 మిలియన్ టన్నులను దేశీయ ఉత్పత్తి, ప్రస్తుత దిగుమతుల ద్వారా భర్తీ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

# ఆత్మనిర్భర భారత్ లక్ష్యం: మోదీ



**న్యూఢిల్లీ:** బిజెపికి కార్యకర్తలే బలమని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మోదీ మాట్లాడుతూ 'రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అనే విశాలమైన... పవిత్రమైన మర్రిచెట్టు నీడలో స్వచ్ఛమైన సంకల్పంతో, చిత్తశుద్ధితో రాజకీయాల్లోకి అడుగుపెట్టే స్ఫూర్తిని మేము పొందాం. కొన్ని దశాబ్దాల పాటు సంస్థ కోసం విధానాలు రూపొందించడానికే మేము మా శక్తిని అంకితం చేశాం. ఆ తర్వాత బిజెపి తనను తాను ఒక బలమైన, కార్యకర్తల ఆధారిత పార్టీగా తీర్చిదిద్దుకోవడంలో సర్వశక్తులూ ఒడ్డి కృషి చేసిన సమయం ఆసన్నమైంది. సేవాభావంతో పనిచేయడానికి అంకితమైన పార్టీ సిద్ధాంతాలనే తమ జీవిత ఆదర్శాలుగా మలుచుకున్నాం. మరే పరిస్థితుల్లోనూ తమ విలువలతో రాజీపడని, అటువంటి విశాలమైన కార్యకర్తల సమూహాన్ని మేము నిర్మించాము' అని అన్నారు. 'మా ధ్యేయ సాధన ఇంకా కొనసాగుతూనే ఉంది. ఉమ్మడి పౌరస్మృతి, ఒకే దేశంఒకే ఎన్నిక వంటి అంశాలపై దేశంలో తీవ్రమైన చర్చలు జరుగుతున్నాయి. ఈ దిశగా సానుకూల పురోగతి సాధిస్తాం. అభివద్ధి చెందిన భారతదేశాన్ని ఆత్మనిర్భర భారతదేశాన్ని నిర్మించడమే మా లక్ష్యం. ఈ లక్ష్యాన్ని సాధించడానికి మేము నిస్వార్థంగా పని చేస్తూనే ఉంటాం' అని మోదీ పేర్కొన్నారు. బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కోట్లాది మంది తమ కార్యకర్తలకు మరోసారి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని మోదీ అన్నారు.

# చిన్న సిలిండర్ల సరఫరా పెంపు




**న్యూఢిల్లీ:** ప్రపంచవ్యాప్తంగా చమురు, గ్యాస్ సంక్షోభం తీవ్రతరమవుతున్న వేళ భారత్‌లో ఎల్పీజీ కొరతపై ఆందోళనలు పెరిగాయి. ముఖ్యంగా హోర్ముజ్ జలసంధి ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరగడం, ఇరాన్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికలు జారీ చేయడంతో పరిస్థితి మరింత క్లిష్టమైంది. దీంతో దేశంలో ఎల్పీజీ సరఫరాను స్థిరంగా ఉంచేందుకు మోదీ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దేశంలో ఎల్పీజీ కొరతను ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వం ఐదు కిలోల చిన్న సిలిండర్ల (ఎఫ్‌టీఎల్ సిలిండర్లు) సరఫరాను పెంచింది. సాధారణంగా అందించే 14.2 కిలోల సబ్సిడీ సిలిండర్లకు భిన్నంగా... ఈ చిన్న సిలిండర్లు మార్కెట్ ధరలకు అందుబాటులో ఉంటాయి. వీటిని సమీప గ్యాస్ ఏజెన్సీల వద్ద నేరుగా కౌంటర్‌లో పొందవచ్చు. ఈ చిన్న సిలిండర్లకు డిమాండ్ పెరుగుతోంది. మార్చి 23 నుంచి ఇప్పటివరకు దేశవ్యాప్తంగా సుమారు 6.6 లక్షల సిలిండర్లు విక్రయమైనట్లు పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఎల్పీజీ కొరత సమయంలో ఈ సిలిండర్లు వినియోగదారులకు ఉపశమనం కలిగిస్తున్నాయి. ముఖ్యంగా, ఎఫ్‌టీఎల్ సిలిండర్లు కొనుగోలు చేయడానికి చిరునామా రుజువు అవసరం లేదు. కేవలం చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డు చూపిస్తే సరిపోతుంది. దీంతో ఎవరైనా సులభంగా ఈ సిలిండర్లు పొందడానికి వీలుంది. ఎల్పీజీ, పెట్రోల్, డీజిల్ నిల్వల విషయంలోనూ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. భయాందోళనలతో అధికంగా కొనుగోలు చేయవద్దని ప్రజలను కోరింది. బ్లాక్ మార్కెటింగ్, నిల్వలపై తనిఖీలు నిర్వహిస్తూ 3,700కు పైగా దాడులు చేసి, దాదాపు 1,000 షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఇప్పటివరకు 36 మంది డీలర్లపై సస్పెన్షన్ వేటు వేసింది. మరోవైపు, దేశంలోని రిఫైనరీలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. గృహ అవసరాలు, రవాణా రంగాలకు సరఫరాకు ఎటువంటి అంతరాయం లేకుండా కొనసాగుతోందని తెలిపింది. రాబోయే రోజుల్లో ఎల్పీజీ సరఫరా పెరగడంతో పరిస్థితి మరింత మెరుగుపడే అవకాశాలు ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు.

# అరుణాచల్ సిఎం కుటుంబ సంస్థలపై విచారణ

## సుప్రీంకోర్టు ఆదేశం

**న్యూఢిల్లీ:** అరుణాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండూ కుటుంబానికి చెందిన సంస్థలపై సుప్రీం కోర్టు సోమవారం సీబీఐ విచారణకు ఆదేశించింది. రెండువారాల్లోగా లిఖితపూర్వక నివేదిక సమర్పించాలని జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్‌వీ అంజారియాతో కూడిన ధర్మాసనం సిబిఐని ఆదేశించింది. 2015 జనవరి నుండి 2025 డిసెంబర్ మధ్య కాలానికి సంబంధించి ప్రజాపనులు, ఒప్పందాలు, కాంట్రాక్టుల అమలును ప్రాథమిక విచారణ పరిధిలోకి తీసుకోనుంది. సీబీఐకి పూర్తి సహకారం అందించాలని, ప్రత్యేక నోడల్ అధికారిని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. రికార్డులు ధ్వంసం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని స్పష్టం చేసింది. 16 వారాల్లోగా దర్యాప్తుపై స్టేటస్ రిపోర్టు సమర్పించాలని సీబీఐని కోరింది. ప్రభుత్వ కాంట్రాక్టులు, టెండర్లను ముఖ్యమంత్రి తన భార్య, తల్లి, మేనల్లుడికి చెందిన సంస్థలకు కేటాయించారంటూ 'సేవ్ మాన్ రీజియన్ ఫెడరేషన్', 'వలంటరీ అరుణాచల్ సేన' పిటిషన్లు దాఖలు చేశాయి. పేమా ఖండుకు సన్నిహితంగా ఉండే వ్యక్తులకు... ముఖ్యంగా భార్యతో సంబంధం ఉన్న నిర్మాణ సంస్థ మిసెస్ బ్రాండ్ ఈగల్స్‌కు పక్షపాతంగా కీలకమైన టెండర్లు కేటాయించారంటూ ఈ సంస్థలు 2024లో సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. తవాంగ్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యే, మిసెస్ అలయన్స్ ట్రేడింగ్ కో యజమాని అయిన పేమా మేనల్లుడు సెరింగ్ తాషికి నిబంధనలు ఉల్లంఘిస్తూ పనుల కాంట్రాక్టులు కేటాయించారని పిటిషన్‌లో పేర్కొన్నారు. విచారణ సందర్భంగా ఆ కాలంలో రాష్ట్రంలో కేటాయించిన మొత్తం కాంట్రాక్టుల్లో ఈ ఒప్పందాలు సుమారు మూడు శాతం మాత్రమే కలిగి ఉన్నాయని పిటిషనర్లు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి విచారణ నిష్పక్షపాతంగా ఉండకపోవచ్చని, స్వతంత్ర దర్యాప్తు చేపట్టాలని కోరారు. సుమారు రూ.1,245 కోట్ల విలువైన పనులు టెండర్ల ద్వారా కేటాయించారని, అదనంగా రూ.25 కోట్ల విలువైన పనులకు వర్క్ ఆర్డర్లు జారీ చేసినట్లు పిటిషనర్లు పేర్కొన్నారు.

## జాతీయ రహదారులపైకి పశువులు

# కేంద్రం, రాష్ట్రాలకు సుప్రీం నోటీసులు



**న్యూఢిల్లీ:** జాతీయరహదారుల పైకి పశువులు వస్తుండడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. జాతీయ రహదారులపై పశువులు తిరగడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ ప్రమాదాల్లో వాహనదారులతో పాటు మూగజీవాలు ప్రాణాలు కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తంచేసింది. ఆయా రహదారులపై వీధి పశువుల చొరబాటుపై నాలుగు వారాల్లోగా ప్రతిస్పందన తెలియజేయాలని కోరుతూ కేంద్రం, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది. జాతీయరహదారికి పశువులను దూరంగా ఉంచాలంటూ దాఖలైన పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. రహదారుల పైకి పశువుల ప్రవేశాన్ని నివారించడానికి జాతీయ మార్గదర్శకాలు రూపొందించి... అమలుచేసేలా అధికారులను ఆదేశించాలని పిటిషనర్ కోరారు. పశువులు, ఇతర జంతువులు రాకుండా జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలలో ఫెన్సింగ్ ఏర్పాటుచేయాలని విజ్ఞప్తి చేశారు. పశువుల వల్ల జరిగే ప్రమాదాల బారినపడిన బాధితులకు పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అత్యున్నత న్యాయస్థానాన్ని కోరారు.

## మదర్సాలో సోదాలు

# తుపాకులు, తూటాలు స్వాధీనం

**పాట్నా:** బిహార్‌లోని మోతిహరి జిల్లాలో పోలీసులు నిర్వహించిన ఆకస్మిక దాడులు సంచలనం సష్టించాయి. నిఘా వర్గాల సమాచారంతో ఒక మదర్సా ప్రాంగణంపై పోలీసులు సోదా చేశారు. ఈ సోదాలో అక్రమ ఆయుధాలు, కీలక పత్రాలు లభ్యం కావడంతో స్థానికంగా కలకలం రేగింది. దీనిపై అధికారులు మాట్లాడుతూ ఈ దాడిలో ఒక పిస్టల్, తూటాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఏదైనా పెద్ద నేరానికి లేదా విధ్వంసానికి పాల్పడేందుకు ఇక్కడ కుట్ర జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఆయుధాలతో పాటు కీలక పత్రాలను కూడా స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. మోతిహరి ఎస్పీ స్వర్ణ ప్రభాత్ మాట్లాడుతూ ఈ మదర్సాలో ఆయుధాల క్రయవిక్రయాలు జరుగుతున్నాయని, పెద్ద నేరానికి ప్రణాళికలు రచిస్తున్నారని ముందస్తు సమాచారం అందింది. దీంతో చకియా డీఎస్పీ సంతోష్ కుమార్, ఎస్‌హెచ్‌ఓ మున్నా కుమార్ నేతృత్వంలో ప్రత్యేక బందం మదర్సాపై దాడులు నిర్వహించింది. ఈ ఆపరేషన్ సందర్భంగా ముగ్గురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. కేసు తీవ్రత దష్ట్యా డాగ్ స్క్వాడ్, ఫోరెన్సిక్ బందాలను పిలిపించి సోదాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. మదర్సా ప్రాంగణాన్ని సీల్ చేసి, భారీ భద్రత ఏర్పాటు చేశామన్నారు.

# మాజీ ఆర్మీ ఉద్యోగి అమానుషం

## జామకాయ కోసినందుకు చిన్నారికి చిత్రహింసలు

**న్యూఢిల్లీ:** ఓ చిన్నారి (4)పై మాజీ ఆర్మీ ఉద్యోగి దారుణానికి ఒడిగట్టాడు. తన ఇంట్లో చెట్టునుంచి జామకాయ తెంచిందన్న కోపంతో చిన్నారి కాళ్లు, చేతులు కట్టేసి చిత్ర హింసలకు గురి చేశాడు. ఈ సంఘటన హిమాచల్ ప్రదేశ్‌లో ఆలస్యంగా వెలుగు చూసింది. నా జిల్లాలో ఓ గ్రామానికి చెందిన మాజీ ఆర్మీ ఉద్యోగి ఇంట్లో జామ చెట్టు ఉంది. దానికి పెద్ద సంఖ్యలో జామకాయలు కాశాయి. అదే గ్రామానికి చెందిన ఓ చిన్నారి చెట్టుకు ఉన్న జామకాయను తెంచింది. ఇది చూసిన మాజీ ఆర్మీ ఉద్యోగి బాలికపై రెచ్చిపోయాడు. బాలిక కాళ్లు, చేతులు కట్టేసి చిత్ర హింసలు పెట్టాడు. విడిచిపెట్టమని బాలిక ఎంత బతిమాలినా అతడి మనసు కరగలేదు. బాలిక అరుపులు విన్న ఓ వ్యక్తి అటువైపు వచ్చాడు. ఆ వ్యక్తిని చూడగానే 'అంకుల్, నన్ను కాపాడండి' అంటూ బాలిక వేడుకుంది. ఆ వ్యక్తి బాలికను విడిపించే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. కొద్దిసేపటి తర్వాత పెద్ద సంఖ్యలో జనం అక్కడికి వచ్చారు. బాలికను విడిపించి తీసుకెళ్లిపోయారు. ఇక, ఈ సంఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వైరల్ వీడియో జిల్లా అధికారులు, పోలీసుల దష్టికి వెళ్లింది. పోలీసులు విచారణ చేపట్టారు. బాలికను వైద్య పరీక్షల నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. స్థానిక పోలీసులు సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మాజీ ఆర్మీ ఉద్యోగిపై నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అతడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# సునేత్ర పవార్‌కు ఝలక్.. బారామతి బరిలో కాంగ్రెస్



**ముంబయి:** మహారాష్ట్ర రాజకీయాల్లో మరో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. బారామతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఉప ఎన్నిక నేపథ్యంలో అజిత్ పవార్ భార్య సునేత్ర పవార్‌కు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. సునేత్ర పవార్ విజ్ఞప్తిని కాంగ్రెస్ అధిష్ఠానం తిరస్కరించింది. దీంతో, ఉప ఎన్నికను ఏకగ్రీవం చేయాలనుకున్న ఆమె ప్రయత్నం విఫలమైంది. మహారాష్ట్ర డిప్యూటీ సీఎంగా ఉన్న అజిత్ పవార్ ఇటీవలే విమాన ప్రమాదంలో మరణించిన విషయం తెలిసిందే. ఆయన మరణం కారణంగా బారామతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఉప ఎన్నికలు నిర్వహించాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ స్థానం నుంచి ఆయన భార్య సునేత్ర పవార్ పోటీలో నిలబడ్డారు. బారామతి నుంచి సునేత్ర ఏకగ్రీవంగా ఎన్నిక కావాలని ఆకాంక్షించారు. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీతో ఆమె చర్చలు జరిపారు. మహారాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు హర్షవర్ధన్ సప్కల్‌ను కలిశారు. పోటీలో కాంగ్రెస్ అభ్యర్థి దిగకుండా ఉండాలనే ప్రయత్నాలు చేశారు. కానీ, అభ్యర్థిని పోటీలో దింపాలని కాంగ్రెస్ నిర్ణయం తీసుకుంది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే న్యాయవాది ఆకాష్ విశ్వనాథ్ మోర్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. మరోవైపు, ఆమె ఉద్ధవ్ ఠాక్రేను కూడా సంప్రదించారు. ఇప్పటికీ శివసేన యూబీటీ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఆ పార్టీ నేత సంజయ్ రౌత్ అన్నారు. ఆమె బిజెపితో పొత్తులో ఉన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకుంటున్నట్లు చెప్పారు.

# ఎంపిలుగా శరద్ పవార్, అథవాలే ప్రమాణం





**న్యూఢిల్లీ:** పశ్చిమ బెంగాల్, ఒడిశా, తమిళనాడు, మహారాష్ట్ర నుంచి ఎన్నికైన ఎంపిలు రాజ్యసభలో సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఎన్‌సిపి ఎస్‌సిపి అధ్యక్షుడు శరద్ పవార్, కేంద్రమంత్రి రాందాస్ అథవాలే, డిఎంకె నేత తిరుచ్చి శివ ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ఆయా పార్టీలకు చెందిన ప్రముఖ నేతలంతా హాజరయ్యారు. గత నెల ఆయా రాష్ట్రాల్లో రాజ్యసభ ఎన్నికలు జరిగాయి. బిహార్‌లో అనూహ్యంగా నితీశ్ కుమార్ రాజ్యసభకు పోటీ చేసి గెలుపొందారు. దీంతో ఆయన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయనున్నారు. ఆయన వారసుడిగా బిజెపి వ్యక్తి రానున్నారు. అయితే ఆ వారసుడి ఎవరన్నది అధిష్ఠానం ఇంకా తేల్చడం లేదు. ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత ఎంపిక జరగొచ్చని వార్తలు వినిపిస్తున్నాయి.

